నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
18 మార్చి
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా

## భారత్ మాత్రమే కాదు..
# వికసిత ఏపీ మా లక్ష్యం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మా జెండా వేరైనా అజెండా ప్రజా సంక్షేమమే : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని స్థాపిస్తాం : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధీమా

వివరాలు 7లో

## జిల్లాలో ప్రశాంతంగా
## ముగిసిన గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష

పేపర్-1కు 63.06 శాతం, పేపర్-2కు 62.66 శాతం హాజరు

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 17, మేజర్ న్యూస్ : జిల్లాలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)-గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడలో 24 కేంద్రాల్లో 10,526 మంది అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయగా.. ఉదయం జరిగిన పేపర్-1కు 63.06 శాతం (6,638), మధ్యాహ్నం జరిగిన

వివరాలు 2లో...



## గెలిచే సత్తాలేకనే కూటమి పాట

చంద్రబాబును రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ క్షమించరు

జన తీర్పులో కూటమి కొట్టుకుపోవడం ఖాయం

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

వివరాలు 2లో



## నిజాయితీగానే ఉంటా.. పని చేస్తా

మచిలీపట్నం వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు

2లో

(మొదటిపేజీ తరువాయి)

### జిల్లాలో ప్రశాంతంగా

## ముగిసిన గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష

పేపర్-2కు 62.66 శాతం (6,596) మంది హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన కోఆర్డినేటింగ్, కస్టోడియన్, రూట్, లైజనింగ్ అధికారులు తదితరులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ప్రజా రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వెల్లడించారు.



**పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్:** ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పేపర్-2కు పరీక్ష జరగ్గా.. జిల్లా జాయింట్ కలెక్టర్, కోఆర్డినేటింగ్ అధికారి డా. పి.సంపత్ కుమార్ ఆదివారం విజయవాడలోని వివిధ పరీక్ష కేంద్రాలను సందర్శించారు. బిషప్ అజరయ్య జూనియర్ కాలేజీ, శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలిచ్చారు.

## అవనిగడ్డలో వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించండి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అత్యధిక ఓట్లు కలిగిన సామాజిక వర్గాలను విస్మరించడం తగదని, వెనుకబడిన వర్గాల నుండి బలమైన నేతను అసెంబ్లీ బరిలో నిలిపి గెలిపించుకోవడం ద్వారా వెనుకబడిన వర్గాల రాజకీయ ఎదుగుదలకు అందరం కృషి చేయాలని ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, టిఎస్ ఆర్ గ్రూప్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు అన్నారు. అవనిగడ్డ ఏ.వన్ ఫంక్షన్ హాల్ లో మాల మహానాడు కృష్ణాజిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్ అధ్యక్షత జరిగిన ఆదివారం సాయంత్రం జరిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ముఖ్య నేతల ఆత్మీయ సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గం లో దశాబ్దల కాలంగా ఒకే సామాజిక వర్గం రాజకీయ బరిలో నిలవడం ఇతర వెనుకబడిన వర్గాలను అన్ని రాజకీయ పార్టీలు విస్మరించడం వారి వెనుకబాటుతనానికి కారణమని, సామాజిక సేవలో ప్రజా ఉద్యమాలలో ముందుండే వ్యక్తులను నిజాయితీ పరులను తమ అభ్యర్థిగా ఎన్నుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలపై ఒకే సామాజిక వర్గం రాజకీయ పెత్తనం చేస్తూ ఏళ్ల తరబడి అధికారాన్ని అనుభవిస్తున్నారని ఆ రాజ్యాధికారాన్ని బీసీలకు అందిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్మేన్ సంఘ కార్యదర్శి హైకోర్టు న్యాయవాది సైకం రాజశేఖర్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో బీసీలకు మరో బలమైన సామాజిక వర్గంగా ఉన్న అగ్నికుల క్షత్రియుల తరఫునుండి ఒక అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలపడంగాని ఇతర బీసీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడం గానీ చేసి అవనిగడ్డలో బీసీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ చైతన్య వేదిక అధ్యక్షులు బిసి రమణ, రైతు కూలీ సంఘం నాయకులు సింగోతు మోహన్ రావు ఏఐసిసి జాతీయ ప్రధాన కార్యదర్శి కోట కరుణ్ కుమార్, అంద్రాజు శ్రీనివాసరావు, ఎస్టీ సంఘం నేత బోడ వెంకన్న, వడ్డెర సంఘం నేత వేముల వెంకటేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ సంఘం, ఎల్ ఆచారి, బొల్లా ఫణి బాబు, మైనారిటీ సంఘం నేత ఎన్ ఖాదరవల్లి, అవనిగడ్డ మాజీ ఎంపీపీ దిడ్ల ప్రసాద్, నారే పాలెం శంకర్రావు, పూతర్లంక రమేష్, అవనిగడ్డ రజినీ కాంత్ కాగితాల సుదర్శన్, వివిధ సంఘాల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలిచే సత్తాలేకనే కూటమి పాట

### చంద్రబాబును రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ క్షమించరు

### జన తీర్పులో కూటమి కొట్టుకుపోవడం ఖాయం

### వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సొంతంగా గెలిచే సత్తా లేకనే పొత్తుల కోసం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వెంపర్లాడుతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని దుయ్యబట్టారు. స్థానిక 39వ డివిజన్ జూట్ మిల్లు సమీపంలో శనివారం 30 కుటుంబాలవారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఎన్ని పార్టీలు కలిసి పోటీ చేసినా.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనానికి ఎదురు నిలిచే ప్రసక్తే లేదని దీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా అంతిమ విజయం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో జనం ఇచ్చే తీర్పు సునామీలా ఉంటుందని, ఆ సునామీలో ప్రతిపక్ష పార్టీలన్నీ కొట్టుకుపోవడం ఖాయమని చెప్పారు. ఒంటరిగా గెలవలేని చంద్రబాబునాయుడు ప్రతి ఎన్నికల్లో ఎవరో ఒకరితో పొత్తులు పెట్టుకోవడం సహజమని తెలిపారు. దీర్ఘకాలం పాటు ముఖ్యమంత్రిగా పనిచేసినా ప్రజలకు ఏమీ చేయలేని అసమర్థ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే చరిత్రలో నిలిచారని దుయ్యబట్టారు. ఈ రాష్ట్ర ప్రజలెవరూ చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదన్నారు. బాబుకి గెలవలేమని తెలిసే పవన్‌కల్యాన్, మోదీ వెంటపడుతున్నారని, ఎలాగైనా ఈ సారి తనను గెలిపించాలని వారిని ప్రాధేయపడుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు ఎన్ని విధాలుగా ప్రయత్నించినా టీడీపీ గెలిచే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

**పవన్ కల్యాన్‌కు స్పష్టమైన విధానం లేదు**

పొన్నూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి కిలారు రోశయ్య మాట్లాడుతూ పవన్‌కల్యాన్ ఒక స్పష్టమైన విధానం అంటూ లేకుండా రాజకీయ ప్రయాణం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబునాయుడి ప్రయోజనాల కోసమే పవన్ కల్యాణ్ పనిచేస్తున్నారనే విషయాన్ని గ్రహించిన ఆయన అభిమానులు ఈ విషయాన్ని తట్టుకోలేకపోతున్నారని తెలిపారు. అందుకే వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరేందుకు పెద్ద సంఖ్యలో ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. ముందు ముందు ఈ చేరికలు మరింతగా ఉంటాయని తెలిపారు. చంద్రబాబునాయుడి కుట్రల ఫలితంగానే జనసేన పార్టీ ఖాళీ అయ్యే దుస్థితి నెలకొందని చెప్పారు. అనంతరం మంత్రి జనసేన నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ జెండా కప్పి వారితో ఆప్యాయంగా పలకరించారు. జనసేన నుంచి షేక్ షబ్బీర్, షేక్ జిలానీ, షేక్ హుస్సేన్, పఠాన్ జమీల్యా, బి.మణికంఠ, బి.కృష్ణ, హెచ్.మహేష్, కె.సునీల్, పి.సుందరరావు, పీటర్ పాల్, పి.నాగరాజు, బూసా మణి, కె.సాల్మన్, పి.షణ్ముగం, బి.శ్రీనివాసరావు, దేవరపల్లి రోషన్ తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి టీఎల్‌వీ ఆంజినేయులు, జేసీఎస్ కన్వీనర్ ఇన్నారెడ్డి, బూత్ కన్వీనర్లు కరిముల్లా, శేషాద్రి అంజినాయుడు, జె.దినేష్, టీఎల్‌వీ పవన్, జి.దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటిపూడి కామాక్షికి స్వర్ణపతక ప్రదానం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి 27వ వార్షిక మహోత్సవాల సందర్భంగా ఆదివారం సంగీత విద్వాంసురాలు అంబటిపూడి కామాక్షిని స్వర్ణపతకంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి. విజయ అధ్యక్షత వహించారు. సభలో ముఖ్యఅతిథిగా జయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ డాక్టర్ భువనగిరి శ్రీకృష్ణవేణి, ఆంధ్రప్రదేశ్ జుడీషియల్ ప్రివ్యూ జస్టిస్ డాక్టర్ బులుసు శివశంకరరావు, పాత్రికేయులు మునుగంటి వెంకటరావు, డాక్టర్ బయ్యా శ్రీనివాసరావు, ఆలయకమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ టి. సూర్యకాంతం, ప్రధాన కార్యదర్శి యం.వై. శేషురాణి, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజరాజేశ్వరి, యం. మీనాక్షి, పి. లలితాదేవి, కార్యదర్శి మంగాదేవి, ఉపకార్యదర్శి యం. మాధవీకృష్ణ, డాక్టర్ సుమిత్రా, యం. గిరిజా, కోశాధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొని సంగీత విద్వాంసురాలు అంబటిపూడి కామాక్షిని స్వర్ణపతకంతో సంగీత రంగంలో భారతీదేవిని, సాహిత్యరంగంలో సుఖవాసి మల్లిఖార్జునరాయశాస్త్రి, నృత్యరంగంలో బి. సురేష్‌బాబు, ఆధ్యాత్మిక రంగంలో డాక్టర్ డి.యన్. దీక్షిత్, సామాజికరంగంలో చెన్నంశెట్టి రామారావు లను గౌరవ పురస్కారాలతో ఘనంగా సత్కారించారు. సభానంతరం జరిగిన వయోలిన్ కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంబటిపూడి కామాక్షి వయోలిన్‌పై పలు వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా పలికించారు. మృదంగంపై మల్లాది శివానంద యశస్వి, ఘటంపై ఎ.యస్.ఆర్. కౌండిన్య వాయిద్య సహకారం అందించారు.

# నిజాయితీగానే ఉంటా నిజాయితీగానే పని చేస్తా

### మచిలీపట్నంలో క్యాన్సర్ వైద్యశాల అవసరం ఉంది

### సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలు ఆర్థికంగా బలపడ్డాయి.

### నవరత్నాలు తొమ్మిదే అమలవుతున్న పథకాలు 109

### జగన్ నమ్మకాన్ని నిజం చేస్తా..

### మచిలీపట్నం వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నిజాయితీగానే ఉంటా... నిజాయితీగానే పని చేస్తా... నన్ను నమ్మి పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టిన ముఖ్యమంత్రి జగన్ మహన్ రెడ్డికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ రుణపడి ఉంటానని... అలాగే పార్టీ గెలుపే ముఖ్యంగా ఇతర ఎమ్మెల్యే సోదరులతో కలిసి ముందుకు సాగుతూ పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. శనివారం సాయంత్రం చంద్రశేఖరరావు అవనిగడ్డలోని ఆయన స్వగృహంలో ఆదివారం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ తన మనసులోని భావాలను ఈ ప్రాంతం అభివృద్ధికి, ప్రజల కోసం తాను చేయబోయే అభివృద్ధి ప్రణాళికలను గురించి వెల్లడించారు. వైద్యుల బాధలు తెలుసు పేదల బాధలు తెలుసు..: తాను ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ వైద్యునిగా 23 సంవత్సరాలు, ప్రైవేటు ఆసుపత్రిలో 15 సంవత్సరాలు మొత్తంగా 38 సంవత్సరాలు నుంచి వైద్య వృత్తిలో కొనసాగుతున్నానని చెప్పారు. దీనివల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే వైద్యుల బాధలు తెలుసునని అలాగే ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే పేదల బాధలు తనకు తెలుసునని అన్నారు. మునుముందు ఎవరికి ఎలాంటి బాధలు లేకుండా ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ప్రత్యేక క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలో క్యాన్సర్ వైద్యులను నియమించినప్పటికీ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గల పూర్తిస్థాయి క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్యాన్సర్ ఆసుపత్రికి ఉత్తమ వైద్య చికిత్స అందించే క్యాన్సర్ ఆసుపత్రిగా తీర్చిదిద్దటమే నా ముఖ్య లక్ష్యం అన్నారు. మచిలీపట్నాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అన్నారు. అందుకు అవసరమైన అన్ని వనరులను సమీకరించి మచిలీపట్నంను అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నానని నొక్కి చెప్పారు. పథకాల వల్ల పేద కుటుంబాలు ఆర్థికంగా బలపడ్డాయి అన్నారు. విద్యా దీవెన వసతి దీవెన వంటి పథకాలు వల్ల నిరుపేదల పిల్లలు ఉన్నత విద్యవంతులుగా ఎదుగుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. నవరత్నాలు తొమ్మిదే... కానీ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు 109 వివిధ రూపాల్లో అమలవుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో చెప్పామా.. లేదా... అనేది పక్కన పెట్టి ప్రజలకు అవసరమా కాదా అనేది మాత్రమే జగన్మోహన్ రెడ్డి ఆలోచిస్తారని ప్రజల కోసం ఎంత దూరమైనా.. ఎవరితో పోరాటానికైనా సిద్ధపడె గొప్ప నాయకుడని ప్రశంసించారు. నా వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని ఆలోచన గానీ అసలు నాకు వ్యాపారాలు అనేవి కానీ ఏమి లేవు. కాబట్టి నేను చేసే ప్రతి పని ప్రజల కోసం, ప్రాంతాల అభివృద్ధి కోసం సేవకుడిగా సేవ చేస్తానే తప్ప మరో ఉద్దేశంతో ఏమి చేయనని నొక్కి చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనమీద నమ్మకం ఉంచి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టారని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాక్షేత్రంలో ప్రజాసేవ పరమావధిగా ముందుకు సాగుతానని వాగ్దానం చేస్తున్నానని అన్నారు.

# బీసీల ఆత్మబంధువు జగనన్న

**చంద్రబాబు దృష్టిలో బీసీలంటే ఓటు బ్యాంకు మాత్రమే**

**56 బీసీ కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశారు**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో బీసీలను బ్యాక్‌బోన్‌గా గుర్తించి, వారికి సంపూర్ణ న్యాయం చేసింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని, బీసీలకు నిజమైన ఆత్మబంధువు ఆయనేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు ఏటీ అగ్రహారంలోని మల్లారెడ్డి నగర్ ఇస్కాన్ టెంపుల్ సమీపంలో ఉన్న బీసీ సంక్షేమ భవన్‌లో ఆదివారం బీసీ సంఘాల నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి విడదల రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నన్ని రోజులు ఎవరైనా బీసీ నాయకులు వెళ్లి కలిస్తే వారిని దుర్భాషలాడాడని గుర్తుచేశారు. బీసీ నాయకులందరికీ అది ప్రత్యక్ష అనుభవమేనని చెప్పారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలను సమాజానికి బ్యాక్‌బోన్‌గా గుర్తించారని చెప్పారు. ముఖ్య మంత్రి కాగానే అన్ని పదవుల్లో బీసీలకు పెద్ద పీట వేశారని అన్నారు. 56 బీసీ కార్పొరేషన్‌లు ఏర్పాటుచేసి, వాటికి చైర్మన్లను నియమించడంతో పాటు వందల మందిని డైరెక్టర్‌లుగా నియమించి బీసీలను రాజ్యాధికారం దిశగా చేయి అందించి నడిపిస్తున్నారని వివరించారు.

చంద్రబాబు రాజ్యసభ పదవులను కోటీశ్వరులకు అమ్ముకుంటుంటే.. జగనన్న రాజ్యసభ ఎంపీ పదవులు సైతం బీసీలకు ఇచ్చి, బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని పేర్కొ న్నారు. రాష్ట్రంలో గత నాలుగు దశాబ్దాలుగా బీసీల కోసమే పనిచేస్తున్న ఆర్.కృష్ణయ్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయనాయకుడిగా కాకుండా గొప్ప సంస్కరణ వాదిగా అభివర్ణించిన విషయాన్ని గుర్తుచేశారు. బీసీలందరూ ఈ విషయాలను గమనించి రానున్న ఎన్నికలలో బీసీలకు మేలు చేసే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని బీసీ సోదరులందరికీ ఒక బీసీ మహిళగా తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. బీసీలంతా ఐక్యంగా మంచి చేసే వారిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ సీట్ల కేటాయింపులో బీసీలకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మాత్ర మే న్యాయం చేసిందని చెప్పారు. అలాంటి పార్టీకి అందరూ అండగా ఉండా లని పిలుపునిచ్చారు. బీసీ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు గూ డూరు నాని ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల శివశంకర యాదవ్, వడ్డెర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు మహేష్ బాబు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మేటి శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దుల రాజా యాదవ్, వసంత్, యోగేశ్వరరావు, మల్లె రమణ, మాజీ కార్పొరేటర్ ఉడతా కృష్ణ, 29వ డివిజన్ కార్పొరేటర్ పగడాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలిసిన ప్రశ్నలకు ముందుగానే సమాధానం రాయాలి



అవనిగడ్డ మేజర్ న్యూస్: సోమవారం నుండి జరుగుతున్న 10 వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎస్టీపీ కుమార్ పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని పులిగడ్డ గురుకుల పాఠశాల విద్యార్థులు 18 వ తేది నుండి ప్రారంభం అయ్యే 10 వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న తరుణంలో ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్ పరీక్షా హాల్‌లో సమయాన్ని వృధా చేయకుండా మీకు తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు రాసుకోవాలని, తెలయని ప్రశ్నలకు తరువాత ఆలోచించి రాసుకోవాలని, అలా కాకుండా విద్యార్థులు ముందుగానే తెలియని ప్రశ్నల గురించి ఆలోచిస్తూ తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు రాయకపోవడంవలన తక్కువ మార్కులు వస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ముందుగా నిబ్బరంగా కంగారు పడకుండా పరీక్షా హాల్లోకి వెళ్లి ప్రశ్నాపత్రం మొత్తం ఒకటికి రెండు సార్లు పూర్తిగా చదువుకుని ప్రశ్నలకు పూర్తి స్థాయిలో జవాబులు ఇచ్చి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించగా, తమ తమ పిల్లలను పరీక్షలు బాగా రాయాలని ఆశీస్సులను చేశారు.



## గుడివాడ నుంచి భారీగా తరలివెళ్లిన పార్టీల శ్రేణులు

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదిక వద్ద, టిడిపి జనసేన బిజెపి నేతలతో కలిసి ర్యాలీను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు. మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ చెన్నై జాతీయ రహదారి పక్కనే వందలాది ఎకరాల సువిశాల మైదానంలో 'ప్రజా గళం' చారిత్రాత్మక సంచలన సభగా జరగబోతోంది. సుదీర్ఘకాలం తర్వాత ఒకే వేదిక పైకి వస్తున్న ముగ్గురు మొనగాళ్లు! కూటమి పార్టీల కార్యకర్తలు, నేతలు, అభిమానులు ప్రజా గళం సభలో పాల్గొనేందుకు ఉరిమే ఉత్సాహం చూపుతున్నారు. సాధారణ ప్రజానీకం సైతం ప్రజా గళం సభలో పాల్గొనేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభ పరిణామం. ఇప్పటికే మంచి జోష్ మీదున్న క్యాడర్.. అధినేతలు ఇచ్చే సందేశంతో మరింత ఉత్సాహంతో రానున్న ఎన్నికల్లో పనిచేసి, కూటమి అఖండ విజయానికి కృషి చేస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే, రాష్ట్ర చరిత్రలో ఈ సభ ఒక మైలు రాయిగా నిలువనుంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత టీడీపీ- జనసేన- బీజేపీ తొలి ఉమ్మడి సభ తమకెంతో ప్రతిష్ఠాత్మకం. దేశ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరి చూపు కూడా ఈ సభ వైపే రాష్ట్రంలో రహదారులన్నీ చిలకలూరిపేట వైపే సాగటం గమనార్హం.

# రేపటి నుండి శ్రీవారి బ్రహ్మోత్సవములు

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవములు ఈ నెల 19 నుంచి 24 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 19న విష్వక్సేన ఆరాధన, ధ్వజారోహణ, అంకురారోపణ, 20న స్వామి వారిని శేషవాహనంపై నగరోత్సవం, 21న ఉదయం హనుమత్ వాహనంపై శ్రీవారి నగరోత్సవం, సాయంత్రం గరుడ వాహనంపై శ్రీవారి ఊరేగింపు, 22న ఉదయం గజవాహనంపై స్వామి నగరోత్సవం, సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం, 23న ఉదయం సువాసిని పూజ, చండీహోమం, సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారి రథోత్సవం, 24న పూర్ణాహుతి, అన్నసమారాధన, పవళింపు సేవ నిర్వహించనున్నారు. ప్రతిరోజు బ్రహ్మోత్సవాల ఉపన్యాస కార్యక్రమాలలో పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు, పలువురు సాహితీవేత్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. సమావేశంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకులు



బొల్లేపల్లి సత్యనారాయణ, ఆలయ కమిటి ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి పుట్టగుంట ప్రభాకరరావు, ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు.



## ఏకగ్రీవం అయిన నూతన పాలకవర్గం

**అవనిగడ్డ మేజర్ న్యూస్:** దివి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిన్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ నూతన పాలక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని పులిగడ్డ ఇరిగేషన్ కార్యాలయం వద్ద జరిగిన పాలక వర్గ సమావేశంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడిగా తోట జగన్మోహన్ రావు, ఉపాధ్యక్షులుగా పొనుగుమాటి వెంకటేశ్వరరావు, సెక్రటరీగా మత్తి వెంకట రమేష్ బాబు. డైరెక్టర్లుగా కొల్లిపార శ్రీనివాసరావు, పెనుమూడి నాగేశ్వరరావు. చావల వెంకటేశ్వరరావు, వీరనాల నాగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోగా నూతన పాలక వర్గాన్ని పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## 18న స్పందన కార్యక్రమం రద్దు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈనెల 18వ తేదీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున స్పందన కార్యక్రమంను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. భారతీయ ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ఎన్నికల ప్రవర్తన నియమావళి ( మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమలులో ఉన్నందున ప్రతి సోమవారం కార్పొరేషన్ లో, జోనల్ కమిషనర్ కార్యాలయాల్లో, సచివాలయాల్లో నిర్వహించే స్పందన కార్యక్రమంను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించవలసిందిగా కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ విజ్ఞప్తి చేశారు.

## స్పందన కార్యక్రమం రద్దు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 17, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ) అమలులో ఉన్నందున ఈ నెల 18వ తేదీ (సోమవారం) నిర్వహించే స్పందన కార్యక్రమం రద్దు చేయటం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదన్నారు. జిల్లాస్థాయిలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమ రద్దు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహించే స్పందన కార్యక్రమం రద్దుచేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ డిల్లీరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ



**తెనాలి, మేజర్ న్యూస్ :** రూరల్ మండలం కటెవరం వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మున్నంగి గ్రామస్థులను జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టిన,ఆమె భర్త వైసీపీ సీనియర్ నాయకులు డాక్టర్ సురేష్ కుమార్ తెనాలి జిల్లా వైద్యశాలలో ఆదివారం పరామర్శించారు.ఘటనకు గల కారణాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.సమస్య ఏమైనా ఉంటే దృష్టికి తీసుకురావాలని బాధితులకు తెలిపారు.ఆమె వెంట రాష్ట్ర దళిత నాయకులు సుద్దపల్లి నాగరాజు తదితరులు ఉన్నారు.

## 102 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



**తెనాలి,మేజర్ న్యూస్ :** తెనాలి రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంటపురం తరపున బాపట్ల జిల్లా చుందూరు మండలం ఎడ్లపల్లి గ్రామం లోని ఆలపాటి వెంకట్రామయ్య జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదవ తరగతి పరీక్షలకు వెళుతున్న 102 మంది విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన ప్యాడ్స్, పెన్నులు, పెన్సి ళ్లు, స్కేల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు పావులూరు రాంబాబు, అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణ,ఫాస్ట్ ప్రెసిడెంట్ ఈద ర వెంకట పూర్ణ చంద్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఈదర శ్రీనివాసరావు, డి.మురళీకృష్ణ, గుమ్మడి వెంకటనారాయణ,కాకుమాను ఉపేంద్ర,జాన్ కిడ్స్ సుబ్రహ్మణ్యం,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రొటేరియన్ కుర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## ఘనంగా మండలి పెళ్లిరోజు వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, విజయలక్ష్మీ దంపతుల పెళ్ళి రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలి బుద్ధప్రసాద్ స్వగృహంలో అదివారం మండలి పెళ్ళి రోజును పురస్కరించుకుని మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ ఘంటసాల రాజమోహన్ రావు, టిడిపి నేతలు అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను మండలి దంపతులు కట్ చేసి మిఠాయిలు పంచి మండలి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి తనయుడు మండలి వెంకట్రామ్ దంపతులు, గుడివాకనరహరి, తెలుగు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజాగళంకు భారీగా తరలివెళ్ళిన కూటమి నేతలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్:** ప్రజాగళం భారీ బహిరంగ సభ చిలకలూరిపేట బొప్పూడి దగ్గర నిర్వహిస్తున్న కూటమి మహాసభకు అవనిగడ్డ నుండి కూటమి నేతలు భారీగా తరలివెళ్ళారు. అన్ని దారులు బొప్పూడి ప్రజాగళం వైపే అవనిగడ్డ నుండి టిడిపి, జనసేన, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ప్రజాగళం బహిరంగ నభ స్థలికి నియోజకవర్గం నుండి కారులు, బస్సు లు పెద్ద ఎత్తున భారీ ర్యాలీగా తరలివెళ్లాయి. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఈ ర్యాలీకి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ జెండా ఊపి ప్రారంభించారు. తరలి వెళ్ళిన వారిలో సీనియర్ టిడిపి నాయకులు మండలి రాంమోహన్ రావు, ఎన్.సి సెల్ నాయకులు ఎం ఆదినారాయణ. జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, గుడివాక నరహరిలతో పాటు పెద్ద ఎత్తున తరలి వెళ్ళగా, జనసేన నాయకులు అప్పికట్ల అప్పారావు ఆధ్వర్యంలో ప్రజాగళం సభా స్థలికి భారీగా ఆ పార్టీ నేతలు అవనిగడ్డ నుండి రేవల్లె, పొన్నూరు, నారా కోడూరు, బుడంపాడు, బొప్పూడి సభా స్థలికి తరలివెళ్ళారు.

## అమ్మవారికి చీర, సారె సమర్పణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమకు కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న గ్రామ దేవత శ్రీ లంకమ్మ అమ్మవారికి ఆర్య వైశ్య సమాజం ఆధ్వర్యంలో చీర సారె నమర్పించారు. ఆదివారం ఆర్యవైశ్య సమాజం మహిళలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా డప్పు కోలాటాలు, మేళతాళాలతో అమ్మవారి ఆలయానికి శోభాయాత్రగా చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చనలు నిర్వహించి చీర, సారె సమర్పించారు. గ్రామంలోని ఆర్యవైశ్య మహిళా ముత్తైదువులు పెద్ద ఎత్తున పసుపు, కుంకుమ, చీర సారె వంటి పూజా సామాగ్రిని ఊరేగింపుగా శోభాయాత్రతో అమ్మవారికి సమర్పించారు. ఆర్యవైశ్య సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రకు ఆర్యవైశ్య నేతలు కోడూరు పవన్, విశ్వంశెట్టి శ్రీను, గోళ్ళ మణికంఠ లతో పాటు పలువురు శోభాయాత్రలో పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమ నిర్మాణానికి రూ.50వేల విరాళం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి నిమ్మలతోటలోని సీయోను వృద్ధాశ్రమ నిర్మాణానికి చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని రూ.50వేలు విరాళంగా అందచేశారు. ఈరోజు ఆశ్రమ నిర్మాణ పనులను పరిశీలించి ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావుకు విరాళం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాని కుమారుడు అనిల్ వంశీ, విశ్రాంత ఈఓఆర్డీ దాసి సీతారామరాజు, టీడీపీ నేత వేముల హరికృష్ణ, దళిత నేత బుల్లా కిషోర్ పాల్గొన్నారు.

# విమానాశ్రయంలో ప్రధానికి ఘనస్వాగతం



**గన్నవరం, మార్చి 17, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గన్నవరం విమానాశ్రయంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం ప్రజాకాలం బహిరంగ సభలో పాల్గొనేందుకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయాన్ని చేరుకున్న ప్రధానమంత్రి మోడీకి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మట్టా ప్రసాద్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, షేక్ బాజీ, బీజేపీ ఏపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షుడు, చిగురుపాటి కుమార స్వామి, బీజేపీ ఏపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు, వుప్పలపాటి శ్రీనివాసరాజు, బీజేపీ లోక్‌సభ క్లస్టర్ ఇంచార్జి, కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు, పోతిన వెంకట మహేష్, జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు, బండ్రెడ్డి రామకృష్ణ, జనసేన పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, బండి రామకృష్ణ, జనసేన పార్టీ ఇంచార్జి మచిలీపట్నం, చలమలశెట్టి రమేష్, జనసేన పార్టీ, గన్నవరం నియోజకవర్గం, బివి రావు, జనసేన పార్టీ సంప్రదించండి కైకలూరు నియోజకవర్గం, కొనకళ్ల నారాయణ, లోక్‌సభ మాజీ ఎంపీ, టీడీపీ కేంద్ర ఉపాధ్యక్షుడు,బోండా ఉమా మహేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ అభ్యర్థి, గన్నవరం, కంభంపాటి రామ్మోహన్‌రావు, టీడీపీ కేంద్ర ప్రధాన కార్యదర్శి, ఎంఎస్ బేగ్, టీడీపీ నేత విజయవాడ వెస్ట్ తదితరులు ప్రధాని మోడీ కి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతం మోడీ ప్రత్యేక హెలికాప్టర్ లో చిలకలూరిపేట బహిరంగసభకు తరలివెళ్లారు.

## నరేంద్ర మోడీని సత్కరించిన తంగిరాల సౌమ్య



**నందిగామ, మార్చి 17, మేజర్ న్యూస్:** చిలకలూరిపేటలో ప్రజా గళం సభకు భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు మోడీ కలయికతో ఇక దుర్మార్గ పరిపాలనకు స్వస్తి సారా వ్యాపారి జగన్మోహన్ రెడ్డి అని వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏది గెలుపు అన్నారు. భారత ప్రధానిని పుష్ప గుచ్ఛమిచ్చి ఎన్టీ ఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ తెదేపా అభ్యర్థి తంగిరాల సౌమ్య సత్కరించారు.

## వైభవంగా రజా మదర్ సా శంకుస్థాపన



**నందిగామ, మార్చి 17, మేజర్ న్యూస్:** పట్టణంలోని డివిఆర్ కాలనీ ఫేజ్ 3 లో గల రజా మసీదు రజా మదర్సా శంకుస్థాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ అహ్మద్ రాజ్వి, పెద్ద మసీదు ముత్తవలి మహమ్మద్ ఖాజా మొహిద్దీన్, మత గురువు సాదిక్,నందిగామ లోని అతిరధ మహారథులు ముస్లిం మత గురువులు భారీ ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా రజా మసీదు ముతవల్లి జమాత్‌లు కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.



ఎన్నికల నేపథ్యంలో..

## పోలీసులు ఫ్లాగ్ మార్చ్

**నందిగామ, మార్చి 17, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., ఆదేశాల మేరకు డి.సి.పి., కె.శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. పర్యవేక్షణలో నందిగామ ఏ.సి.పి. డా. బి.రవికిరణ్ ఆధ్వర్యంలో నందిగామ టౌన్ ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె.హనిష్ ఎస్.ఐ దుర్గమహేశ్వరారావు, సుమారు 100 మంది సివిల్,ఏ.ఆర్. పారామిలటరీ బలగాలు ఏ.పి.ఎస్.పి. పోలీస్ వారితో నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలోని వివిధ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ ను, నందిగామ మండలం లోని లింగాలపాడు, కొత్తబెల్లం కొండవరపాలెం, చేరుకుంపాలెం, పెద్దవరం గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నందిగామ టౌన్ సిఐ హనీష్ పెద్దవరం గ్రామంలో మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకొనుటకు నిర్భయముగా భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు.

# ఎన్నికల కోడ్‌తో ఫ్లెక్సీలు తొలగింపు

### నాయకుల విగ్రహాలకు ముసుగులు







**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ శనివారం నుండి అమలు కావడంతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల లో ఫ్లెక్సీలను తొలగించి రాజకీయ నాయకులు విగ్రహాలకు ముసుగులు వేశారు. అవనిగడ్డ పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవనిగడ్డ రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను ఎన్నికల కోడ్ అమలు అయిన వెంటనే తొలగించాలని సూచించినప్పటికి ఎవరూ తొలగించక పోవడంతో ఆదివారం తోట శ్రీనివాసరావు దగ్గరుండి పంచాయితీ వరిధిలో ఏర్పాటు వలు పార్టీలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను తొలగించారు. అదే విధంగా రాజకీయ నాయకులు విగ్రహాలకు ముఖాలు కనబడకుండా ముసుగు సైతం వేయడంతో ఎన్నికల కోడ్ వంచాయితీ వరిధిలో కొట్టొచ్చినట్లుగా కనబడింది.

# అంకిరెడ్డిపాలెంలో క్రీడా పండుగ





## జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ సెలక్షన్స్‌కు వేదికగా అంకిరెడ్డిపాలెం

### ప్రాబబుల్స్ ఎంపిక చేసిన సెలక్టర్లు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గ్రామ సమగ్రాభివృద్ధిలో భాగంగా క్రీడా హబ్‌గా రూపాంతరం చెందిన అంకిరెడ్డిపాలెం – బాస్కెట్ బాల్ జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికకు చక్కని వేదికగా మారింది. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జిల్లా జట్టులో చోటు దక్కించుకోవాలన్న పట్టుదలతో వచ్చిన క్రీడాకారుల పోటాపోటీ ప్రదర్శనలతో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామం మొత్తం క్రీడా పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన అంకిరెడ్డి పాలెంలో ఇటీవలే అత్యాధునిక వసతులతో కూడిన సింథటిక్ బాస్కెట్ బాల్ కోర్టు నిర్మించిన సంగతి అందరికీ తెలిసిందే. ఒక్క అంకిరెడ్డిపాలెం గ్రామానికి మాత్రమే కాక చుట్టుపక్కల గ్రామాల క్రీడాకారులకు ఉపయుక్తంగానూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్న సమోన్నత సంకల్పంతోనూ.. దీన్ని రూపొందించడం జరిగింది చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని చెట్లతో హరితహారంలా మారిన సుందర ప్రదేశం నడుమ అన్ని రకాల వసతులతో నిర్మితమైన ఈ కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు హాజరై రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లు జరుపుకునేందుకు ఇది అత్యంత అనువుగా ఉందని నాడు వ్యాఖ్యానించడమే కాక నేడు జిల్లా స్థాయి జూనియర్ బాలురు, బాలికల జట్ల ఎంపికకు దీన్ని వేదికగా చేసుకోవడం విశేషం. దీనిపై న్యూ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ అధ్యక్షురాలు మారెళ్ళ రేవతి ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, అంకిరెడ్డిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సింథటిక్ బాస్కెట్ బాల్ కోర్టు రాష్ట్ర స్థాయి పోటీలకు అత్యంత అనుకూలంగా ఉందని తెలిపారు. అవసరమైన అన్ని రకాల వసతులతో క్రీడాకారులకు పూర్తి అనువైన వాతావరణం నెలకొని ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా పరిధిలో జూనియర్ బాలురు, బాలికల జట్ల ఎంపికకు సంబంధించిన సెలక్షన్ ప్రక్రియ యావత్తూ ఇక్కడే చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు.

అందులో భాగంగా బాలురు, బాలికల విభాగాలకు సంబంధించి వేరువేరుగా 20మంది ప్రాబబుల్స్‌ను ఎంపిక చేసినట్లు ఆమె వెల్లడించారు. ఎంపికైన 40 మందికి నెల రోజుల పాటు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి, వారిలో అంతిమంగా ఒక్కో విభాగం నుంచి 12మందితో కూడిన ఫైనల్ జట్లను ఎంపిక చేయడం జరుగుతుందని రేవతి వివరించారు.బాస్కెట్ బాల్ జిల్లా స్థాయి జూనియర్ బాలురు, బాలికల జట్ల ఎంపిక ప్రక్రియలో అసోసియేషన్ జిల్లా సెక్రటరీ జి ఆంజనేయులు, సీనియర్ బాస్కెట్ బాల్ ప్లేయర్ కె శ్రీనివాసమూర్తి, కోచ్ సుకన్య భాగస్వామ్యం అవగా.. అనిల్, వెంకటకృష్ణ అంపైర్లుగా వ్యవహరించారు.



## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చేస్తాం

**తుళ్లూరు మేజర్ న్యూస్ :** రాజధాని అమరావతిలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నట్లు తుళ్లూరు సిఐ సుభాని పేర్కొన్నారు. దానిలో భాగంగా ఆదివారం లింగాయపాలెం ఉద్దండరాయుని పాలెం గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించారు రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కృషి చేస్తామని సి ఐ సుభాని అన్నారు. మండలంలో సమ స్యాత్మక గ్రామాల తో పాటు అన్ని ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ చేస్తామన్నారు ఓటర్లలో నమ్మకం కలిగించడానికి, ప్రశాంతమైన వాతావరణం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు ఫ్లాగ్ మార్చ్ అనేది విధి నిర్వహణలో ఒక భాగమని ఓటర్లలో ముఖ్యంగా నమ్మకాన్ని కలిగించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడం పోలీసుల బాధ్యత అన్నారు. ప్రజలు రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకారం అందించాలని, ఎన్నికలకు ఆటంకం కలిగించే చర్యలను తాము ఉపేక్షించేది లేదని, పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే తమ విధి నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని తెలిపారు.

## గేట్ పరీక్షలో జీవీఆర్ అండ్ ఎస్ విద్యార్థి ప్రతిభ




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు బుడంపాడు జీ వీ ఆర్ అండ్ ఎస్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో బీటెక్ నాలుగో సంవత్సరం సీఎస్ఈ చదువుతున్న యల్ నవీన్ కుమార్ రెడ్డి ఆల్ ఇండియా గేట్ ఎంట్రన్స్ పరీక్ష లో 329 వ ర్యాంక్ సాధించడం జరిగినది. ఈ సంధర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ సింధూర, డైరెక్టర్ కరిమున్నీసా, ప్రిన్సిపల్ రమేష్ బాబు, హెచ్ ఓ డి పాపా రావు వివిధ విభాగాల అధిపతులు అతన్ని అభినందించారు. నవీన్ ఇలా ప్రతిష్ఠాత్మక గెట్ ఎక్సామ్ లో ర్యాంక్ సాధించడం ఇది రెండవ సారి అని డైరెక్టర్ కరిమున్నీసా వివరించారు. తమ కళాశాల విద్యార్థులు అన్నిట్లో ముందంజలో ఉన్నారని ఆమె సూచించారు.

## ఉత్తమ కవితకు సన్మానం



**పొన్నూరు మేజర్ న్యూస్ :** అమరావతి సాహితీ మిత్రుల సదస్సు లో అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కవితల పోటీలో "స్త్రీ " గురించి స్థానిక కొండవీటి కమిటీ హైస్కూల్ లో పని చేస్తున్న మెట్టు శ్రీనివాస రెడ్డి కవిత 'ఏకాక్షరి' ఉత్తమ కవితగా ఎన్నికైనది. ఈ సందర్భంగా 17.3.24న గుంటూరులో నిర్వహించిన సమావేశంలో మెట్టు శ్రీనివాస రెడ్డిని సంస్థ చైర్మన్ రావి రంగా రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యదేవర రవికుమార్, పింగళి భాగ్య లక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని యర్ర గుంట్ల పాణి రావు పర్యవేక్షించారు.



## నవ్యాంధ్ర ప్రగతికి నాంది ప్రజాగళం

### ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ నశీర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ నశీర్ ఆధ్వర్యంలో ఈరోజు చిలకలూరిపేట బొప్పుడిలో జరిగే బహిరంగ సభకు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అభిమానులతో పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతు ఈరోజు చిలకలూరిపేట లో జరిగే ప్రజాగణం సభతో రాష్ట్రంలో నూతన అధ్యాయం మొదలవబోతుందని రాష్ట్ర దారులన్నీ ప్రజాగళం వైపే చూస్తున్నాయని ఈ సభతో జగన్ రెడ్డి పాలన అంతమై ప్రజా పాలన రాబోతుందని నవ్యాంధ్ర ప్రగతికి నాందిగా ప్రజా గళం మారబోతుందని అలాగే ముఖ్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం నుండి ఈరోజు వేలాదిగా ప్రజలు స్వయంగా తరలివస్తున్నారని ప్రజలు సంకల్పంతో ఉన్నారని ఒకపక్క జగన్ రెడ్డి సభలకు మద్యం, డబ్బు ఇచ్చినా గాని ప్రజలు వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయని మరోపక్క ఉమ్మడి పార్టీల సభలకు ప్రజలు తరలి రావడం చూస్తుంటే ఈ ప్రభుత్వం మీద జగన్ రెడ్డి అరాచక పాలన మీద ఎంతగా విసిగి చెందిన ఉన్నారో అర్థమవుతుందని ఈ ప్రజాగళం చరిత్ర సృష్టించబోతుందని మరో 2 నెలలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడబోతుందని తెలియజేశారు.

### ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే

# కఠిన చర్యలు

### గుంటూరు కమిషనర్ కీర్తి చేకూరి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల విధుల్లో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) కీర్తి చేకూరి స్పష్టం చేశారు. ఆదివారం నగరపాలక సంస్థ ఎన్నికల విభాగాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో విధుల్లో లేని సూపరింటెంట్ పద్మకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని మేనేజర్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శనివారం నుండి ఎన్నికల కోడ్ వచ్చినందున ఎన్నికల విధుల్లో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో కీలకమైన ఎన్నికల విభాగం సూపరింటెంట్ సెక్షన్ లో అందుబాటులో లేకపోవడం, గతంలో ఆదేశించిన విధంగా పోలింగ్ కేంద్రాల వారీగా అందిన క్లైమ్స్ ని ఆర్డర్ లో ఉంచడంలో నిర్లక్ష్యంగా ఉండడం గమనించి షోకాజ్ నోటీసు జారీ చేయాలని మేనేజర్ ని ఆదేశించారు. అలాగే ఎన్నికల నిబంధనల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి రాజకీయ పార్టీల ర్యాలీల్లో, ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదని, ఎక్కడైనా పాల్గొన్నట్లు నిరూపణ అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే నగరంలో వార్డ్ సచివాలయాల్లో ముఖ్యమంత్రి, రాజకీయ నాయకుల ఫోటోలు, ప్రభుత్వ పథకాల సూచిక బోర్డ్ లు, పోస్టర్స్, ఫ్లేక్సీలు పూర్తి స్థాయిలో తొలగించాలని నోడల్ అధికారులకు, అడ్మిన్ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. నగరంలో ప్రభుత్వ భవనాలు, జంక్షన్ లు, నగరపాలక సంస్థ స్థలాల్లో ఏర్పాటు చేసిన పోస్టర్స్, ఫ్లేక్సీలు, బ్యానర్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించారని పేర్కొన్నారు.



## ప్రజాగళంకి వేలాదిగా తరలి వెళ్ళిన టీడీపీ శ్రేణులు

### జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కేశినేని శివనాథ్ (చిన్ని), వసంత వెంకట కృష్ణ ప్రసాద్

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ప్రజా గళం పేరుతో చిలకలూరి పేట లో నిర్వహించిన కూటమి సభకు పసుపు సైన్యం పోటెత్తింది. టిడిపి, జనసేన, బిజెపి సంయుక్తంగా చేపట్టిన ఈ మాహా సభకు ఇబ్రహీంపట్నం మండలం నుండి పెద్ద ఎత్తున నేతలు తరలి వెళ్ళారు. బస్సులు, ఆటోలు, కార్లతో నేతలు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. ముందుగా ఇబ్రహీంపట్నం లో ర్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఎన్నికల సమర శంఖం పూరించారు. టిడిపిలో చేరిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మొదటి సారిగా పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వసంత రాకను స్వాగతించిన మైలవరం నియోజకవర్గ టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని వసంత వెనుక అడుగులో అడుగు వేశారు. ర్యాలీ ప్రారంభానికి ముందుగా విజయవాడ పార్లమెంట్ ఇంచార్జి కేశినేని శివనాథ్ (చిన్ని) తో కలిసి ఇబ్రహీంపట్నం ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఉన్న డాక్టర్. బిఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు నేతలు పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో విజయ వాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్( చిన్ని ) మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు హాజరు కావడంతో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మంగా తీసుకున్నట్లు చెప్పారు. కూటమి పార్టీలైన టిడిపి, జనసేన , బిజెపి సంయుక్తంగా ప్రజా గళం సభ విజయవంతం చేయడమే లక్ష్యంగా పనిచేసినట్లు తెలిపారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సారథ్యం లో బస్సులు, ఆటోలు పై వేలాది మంది టిడిపి అభిమానులను సభకు తీసుకెళ్లినట్లు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల భవిష్యత్ కోసం ఏర్పడిన కూటమి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేయనున్నట్లు ప్రకటించారు. మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి విషయం లో పార్టీ నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, టిడిపి నేత గాన్నే ప్రసాద్ (అన్నా) టిడిపి, జనసేన, బిజెపి నేతలు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీని ఓడించాలి



**గన్నవరం, మార్చి 17, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని, దానిని ఓడించడమే లక్ష్యంగా లౌకిక శక్తులు, ప్రజా స్వామ్యవాదులు కదులుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం గన్నవరం అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాలు వద్ద రానున్న ఎన్నికల్లో లౌకిక శక్తులు బలపరిచిన సిపిఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు గెలుపు కోసం పార్టీ నాయకులను సమయత్తం చేస్తూ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని సర్వనాశనం చేయడంలో బిజెపికి ప్రత్యేకత ఉందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు ధారా దత్తం చేయడంలో మోడీ ప్రత్యేక ప్రధానిగా గుర్తింపు పొందాడని ధ్వజమెత్తారు. అదాని, అంబానీలకు విమానాశ్రయాలు, టెలికాం సంస్థలను అప్పగించారని, కొత్త ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా యువకులను మోసం చేశారని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికి మూడు చట్టాలను తీసుకువచ్చారని చెప్పారు.రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేయడంతో వెనక్కి తగ్గారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 370 పార్లమెంటు స్థానాల్లో బిజెపి గెలుస్తుందని చెప్తున్నారని అదే జరిగితే దేశం ప్రమాదంలో పడిపోవడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు హిందూ మతం పేరుతో గొడవలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని తెలిపారు. రామ మందిరం పేరుతో నాటకాలు అడటమే అందుకు నిదర్శనం అన్నారు. రామాలయం పూర్తి కావాలంటే వారు ఐదు సంవత్సరాలు పడుతుందని చెప్పారు. దేశంలో లౌకిక తత్వం వర్ధిల్లాలని మేధావులు, వామపక్షాలు, ప్రజాతంత్ర వాదులు చెప్తున్నారని, అయితే బిజెపి దానికి తూట్లు పొడుస్తుందని మండిపడ్డారు. ఇక రాష్ట్రంలో పరిస్థితి గమనిస్తే.. టిడిపి, జనసేన పార్టీలు బిజెపితో కలసి ముందుకు వెళ్లేందుకు సిద్ధవ్వగా వైసీపీ రహస్య ఒప్పందం పట్టించుకుని ముందుకు వెళుతున్నాయని వివరించారు. ఈ పార్టీలకు ఓడించేందుకు ప్రజలంతా సమాయత్తం కావాలన్నారు.ముఖ్యంగా బీజేపీని అంటకాగే పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. గన్నవరం నియోజకవర్గంలో సిపిఎం పార్టీకి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా నిలబడేది ఎర్రజెండా మాత్రమే చెప్పారు. పుచ్చలపల్లి సుందరయ్య మూడుసార్లు ఈ నియోజకవర్గంలో నుంచి ప్రాతినిధ్యం వహించి దేశంలోనే గన్నవరానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని వివరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ.. ఈసారి గన్నవరం నియోజకవర్గంలో సిపిఎం బలమైన శక్తిగా ఎదగడానికి పార్టీ నాయకత్వం కృషి చేయాలన్నారు. 84 పంచాయితీలు ప్రతి గ్రామంలో సిపిఎం అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఇంటికి కరపత్రం తీసుకు వెళ్లి ప్రజలను చైతన్య పరచాలన్నారు. పార్టీ నాయకులు ఆర్. రఘు, ఎమ్. హరిబాబు, మల్లంపల్లి ఆంజనేయులు, అనుమోలు వెంకటేశ్వరావు, టీవీఎల్ స్వామి, బి. శ్రీను, బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకటరావు, సిపిఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సాధారణ ఎన్నిల షెడ్యుల్ శనివారం జారీ అయిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆదివారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పర్చేందుకు జిల్లా ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల ప్రకటన వెలువడిన 24 గంటల్లో ప్రభుత్వ ఆస్తులపై ఉన్న అన్ని వాల్ రైటింగ్ లు, పోస్టర్లు, పేపర్లు, కట్ ఔట్లు, హోర్డింగ్స్, బ్యానర్లు, జెండాలు వంటి వాటిని వెంటెనే తొలగించాలన్నారు. వాల్ రైటింగ్ లు, పోస్టర్లు, కట్ ఔట్లు, హోర్డింగ్స్, బ్యానర్లు, జెండాలు మొదలైన అన్ని అనధికార రాజకీయ ప్రకటనలు పబ్లిక్ ఆస్తుల వద్ద, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రైల్వే బ్రిడ్జీలు, రోడ్ వే లు, ప్రభుత్వ బస్సులు, ఎలక్ట్రికల్ పోల్స్, మున్సిపల్ సమావేశాల ప్రదేశాల్లో అన్ని రకాల రాజకీయ పరమైన అడ్వర్టైజ్మెంట్లను ఎన్నికల ప్రకటన నుండి 48 గంటల లోపు తొలగించాల్సి ఉందన్నారు. ఎఫ్ ఎస్ టి టీములు క్రియాశీలకంగా పని చేసే విధంగా పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల కమిషన్ నుండి వచ్చిన కంప్లైట్స్ పై అదే రోజు అందుకు సంబంధించిన నివేదికను పంపాల్సి ఉందన్నారు. మీడియా లో వచ్చిన కంప్లైట్స్ కు సంబంధించి వివరాలను 24 గంటల్లోపు పంపాలని తెలిపారు. సివిజిల్ లో వచ్చిన కంప్లైట్స్ ను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోను ఎన్నికల విధులకు వాలంటీర్లను వినియోగించరాదన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధంగా ఎన్నికలకు సంబంధించి నివేదికలు సంబంధిత ప్రోఫార్మా లో సకాలంలో అందించాలన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత యంత్రంగాన్ని అప్రమత్తంగా వుంచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గుంటూరు కలక్టరేట్ లోని వీసి సమావేశ మందిరం నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, జిల్లా రెవిన్యూ అధికారిణి పెద్ది రోజా పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి శాసన సభ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ఫోటోలతో కూడిన ప్రభుత్వ ప్రకటనలు, అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు వంటివన్ని తొలగించి ఈ రోజు సాయంత్రానికి నాటికి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నివేదిక అందించాలన్నారు.

**కంట్రోల్ రూమ్ పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి**

టెలి కాన్ఫరెన్స్ అనంతరం కలక్టరేట్ లోని డీఆర్సి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కంట్రోల్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పరిశీలించి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేసారు.

# మాస్ కాపీయింగ్‌కు మంగళం పాడేనా!

**నేటి నుంచి పది పరీక్షలు**

**47కేంద్రాల్లో పరీక్షలు రాసే విద్యార్థులు 8205 మంది**

**2 ఏళ్ళ క్రితం నియోజకవర్గంలోనే మాస్ కాపీయింగ్ ఆనవాళ్లు**



**గుడివాడ, మేజర్ న్యూస్:** నేటి నుంచి పది పరీక్షలు జరగనుండగా మాస్ కాపీయింగ్ కు ఈసారి అడ్డుకట్ట పడుతుందా లేదోనన్న సందేహం వ్యక్తమౌతుంది. గుడివాడ డివిజన్లో రెండేళ్ల క్రితం మాస్ కాపీయింగ్ ఆనవాళ్లు బయట పడగా పలువురు ఉపాధ్యాయ, సిబ్బందిని అధికారులు సస్పెండ్ చేశారు. అప్పటి వరకూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన మండలాల్లో ఉత్తీర్ణత శాతం అమాంతం పడిపోయింది. చాలా సంవత్సరాలు నూరు శాతం ఉత్తీర్ణత నమోదు చేసుకున్న పాటశాలల్లో కూడా కనీసం 25శాతం మంది కూడా ఉత్తీర్ణులు కాలేకపోయారంటే పరిస్తితి అర్థం చేసుకోవచ్చు. దీంతో గత రెండేళ్లుగా పది పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పడిపోగా.. ఆ రెండేళ్లల్లో తప్పిన విద్యార్థుల్లో చాలామంది ఉత్తీర్ణులయ్యేందుకు ఇప్పటికీ నానా కష్టాలు పడుతున్నారు.

**జీఈఆర్ సర్వే చెప్పిన నిజాలు**

ఈ రెండేళ్లలోనే కొందరు 4సార్లకు పైగా పరీక్షలను రాసినపట్టికీ తప్పిన 1, 2సబ్జెక్టులు కూడా ఉత్తీర్ణులు కాలేకపోతున్నారు. ఈ విష యం గత రెండేళు ల్లగా నిర్వహిస్తున్న జీఈఆర్ సర్వే స్పష్టం చేయడం గమనార్హం.

**వ్యాపారాలు చేస్తున్నట్టు ఆరోపణలు**

ఉపాధ్యాయుల్లో కొందరు చేపల చెరువుల సాగుచేయడం, మరికొందరు ఫైనాన్స్ వ్యాపారం, ఇంకొందరు రియల్ ఎస్టేట్ తో పాటూ షేర్ మార్కెట్ వ్యాపారాలు కూడా వెలగబెడుతున్నట్టు బాధ్యతగల ఉపాధ్యాయులే బాహాటంగా వ్యాఖ్యానించడం గమనార్హం. ఇలాంటి వారి అలానే మంచిగా చదువులు చెప్పేవారికి కూడా చెడ్డపేరు వస్తుందని బాధ్యతతో చదువులు చెప్పే ఉపాధ్యాయులు వాపోతున్నారు. సరిగా చదవని విద్యార్థులను మాస్ కాపీయింగ్ తో ఉత్తీర్ణులను చేయించి పై చదువులకు పంపినా ఇంటర్లో బోల్తాకొట్టి చదువులకూ, పనికీ పనికిరాకుండా పోతున్నారని తల్లిదండ్రులు సైతం వాపోతున్నారు. సక్రమంగా చదువులు చెప్పకుండా దొడ్డిదారిన ఉత్తీర్ణులను చేసి గొప్పలకు పోవడం సమాజానికి మంచిది కాదని మేధావులూ పేర్కొంటున్నారు. సక్రమంగా చదువులు చెప్పకుండా ఇలాంటి అక్రమాలతో ఎంత ప్రగతి తెచ్చినా.. ఈ ప్రభావం కింది స్థాయి విద్యార్థులపై కూడా పడి అసలుకే మోసం వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాస్ కాపీయింగ్ కు తావులేకుండా సక్రమంగా పరీక్షలు నిర్వహిస్తే లోపాలు బహిర్గతమై చక్కదిద్దుకునేందుకు అవకాశం ఉంటుందని కోరుతున్నారు.

**గుడివాడ నియోజక వర్గంలో 47 పరీక్షా కేంద్రాలు - 8205 మంది విద్యార్థులు**

గుడివాడ నియోజకవర్గంలో గుడివాడ పట్టణం, రూరల్ మండలం, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో 47 పరీక్షా కేంద్రాలను కేటాయించారు. వీటిల్లో మొత్తం 8205 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షలు సజావుగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు వివరించారు.

# వికసిత భారత్ మాత్రమే కాదు.. వికసిత ఏపీ మా లక్ష్యం











**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో అవినీతి సర్కారుకు చరమగీతం పాడాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. చిలకలూ రిపేటలో ఆదివారం జరిగిన ఎన్డీఏ సభలో ప్రధాని మోడీ పాల్గొని మాట్లాడా రు. ఏపీ మంత్రులు అవినీతి, అక్రమాల్లో ఒకరిని మించి మరొకరు పోటీ పడుతున్నారన్నారు. తెదేపా, భాజపా, జనసేన కూటమి ఆధ్వర్యంలో బొప్పూడిలో నిర్వహించిన 'ప్రజాగళం' సభకు ప్రధాని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదని.. వీటిని ఒకే కుటుంబం నడుపుతోందని విమర్శించారు.

**ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చాలని కాంగ్రెస్ కుట్ర**

"ప్రతి ఒక్కరూ ఓటు వేసే ముందు రెండు సంకల్పాలు తీసుకోవాలి. ఒకటి.. కేంద్రంలో ఎన్డీయే సర్కారును మూడోసారి స్థాపించటం, రెండోది.. రాష్ట్రంలో అవినీతి వైకాపా సర్కారుకు చరమగీతం పాడటం. ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడింది. దేశంతో పాటు, ఏపీ అభివృద్ధి కాంక్షించే వారంతా ముందు కొచ్చి ఎన్డీయేకు ఓటేయాలి. రాబోయే ఐదేళ్లు చాలా కీలకం. ఎన్డీయేతోనే రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగాన్ని గుర్తించి ఎన్డీయేకు ఓటు వేయాలి"

**చంద్రబాబు, పవన్ పోరాటాన్ని గుర్తించాలి**

"కోటప్ప కొండ దగ్గర బ్రహ్మ, విష్ణు మహేశ్వరుల ఆశీర్వాదం లభించినట్టు భావిస్తున్నా. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి దృఢమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఈసారి ఎన్నికల ఫలితాలు జూన్ 4న రాబోతున్నాయి. అంటే ఎన్డీయే కూటమికి 400 పైచిలుకు సీట్లు వస్తాయని సూచనలా కనిపిస్తోంది. ప్రాంతీయ భావాలతోపాటు, జాతీయ భావాలను కలుపుకొని కూటమి ముందుకెళ్తుంది. ఇందులో భాగస్వాముల సంఖ్య పెరిగితే మరింత బలం పెరుగుతుంది. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఇద్దరూ చాలా కాలం పాటు ఆంధ్ర రాష్ట్ర వికాసానికి చేసిన కృషి, వారి పోరాటాన్ని గుర్తించాలి. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి. అప్పుడే వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యం"

**కాంగ్రెస్‌ను ఎన్టీఆర్ మట్టికరిపించారు..**

"ఇండియా కూటమిలోని పార్టీలు పరస్పరం విరుద్ధంగా మాట్లాడుతుంటాయి. కేరళలో కాంగ్రెస్, లెఫ్ట్ కూటమి పరస్పరం పోటీ పడతాయి. ఢిల్లీలో మాత్రం కలిసిపోతాయి. కాంగ్రెస్ ఇండియా కూటమి మిత్రులను వాడుకుని వదిలేస్తుంది. ఇండియా కూటమి అవసరాల కోసం ఏర్పాటైన స్వార్థపరుల బృందం. నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) శత జయంతి సందర్భంగా రూ. 100 వెండి నాణెం విడుదల చేశాం. రాముడు, కృష్ణుడిని ఎన్టీఆర్.. తెలుగు సమాజంలో సజీవంగా ఉంచారు. ఆయన పోషించిన రాముడు, కృష్ణుడి పాత్రలు అజరామరం. తెలుగు వారికి కాంగ్రెస్ చేసిన అవమానంతోనే తెదేపా పుట్టింది. కాంగ్రెస్‌ను ఎన్టీఆర్ మట్టికరిపించారు. తెలుగువారి ముద్దుబి డ్డ పీవీ నరసింహారావుకు ఎన్డీయే ప్రభుత్వం.. 'భారత రత్న' ఇచ్చి గౌరవించింది"

**వచ్చే ఐదేళ్లు అవకాశం ఇవ్వండి..**

"ఎన్డీయే సర్కారులో ప్రతిఒక్కరూ పేదల కోసం పనిచేస్తారు. ఆవాస్ యోజన కింద ఏపీలో 10 లక్షల ఇళ్లు ఇచ్చాం. జలజీవన్ మిషన్ కింద కోటి ఇళ్లకు తాగునీరు అందించాం. కిసాన్ సమ్మాన్ నిధితో పల్నాడు ప్రజలకు రూ.700 కోట్లు ఇచ్చాం. ఆయుష్మాన్ భారత్‌తో ఏపీలో 1.25 కోట్ల మందికి లబ్ధి జరిగింది. ఆంధ్రప్రదేశ్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాం. విజయనగరం జిల్లాలో జాతీయ గిరిజన యూరివర్సిటీని ఏర్పాటు చేశాం. విశాఖలో ఐఐఎం, ఐఐఈ, తిరుపతిలో ఐఐటీ, ఐసర్, మంగళగిరిలో ఎయిమ్స్ నిర్మించాం. పదేళ్లలో ఆంధ్రప్రదేశ్ యువత కోసం అనేక జాతీయ విద్యా సంస్థలు నెలకొల్పాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ఇవి స్థాపించాం. వచ్చే ఐదేళ్లూ డబుల్ ఇంజిన్ సర్కారుకే అవకాశం ఇవ్వండి. ఏపీలో నీలి విప్లవానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. మహిళలు, యువతకు కొత్త అవకాశాల సృష్టికి ప్రణాళికలు ఏర్పడుతాయి" అని అన్నారు.

**మా జెండాలు వేరైనా అజెండా ప్రజా సంక్షేమమే : చంద్రబాబు నాయుడు**



ఈ ఎన్నికల్లో గెలుపు ఎన్డీయేదేనని ఇందులో ఎవరికీ అనుమానం లేదని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. తెదేపా, జనసేన, భాజపా ఆధ్వర్యంలో బొప్పూడిలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. "ఐదు కోట్ల తెలుగు ప్రజల తరఫున ప్రగతివాది ప్రధాని మోదీకి స్వాగతం. రాష్ట్ర పునర్ నిర్మాణ సభ ఇది. ప్రజల ఆశల్ని, ఆకాంక్షల్ని సాకారం చేసే సభ. ఐదేళ్లలో విధ్వంస, అహంకార పాలనతో ప్రజల జీవితాలు నాశనం అయ్యాయి. ప్రజల గుండె చప్పుడు బలంగా వినిపించడానికే మూడు పార్టీలు జట్టు కట్టాయి. రాబోయే ఎన్నికల్లో మీరు ఇచ్చే తీర్పు రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. మీరు మమ్మల్ని ఆశీర్వదించాలి. మా జెండాలు వేరే కావచ్చు. మా అజెండా ఒక్కటే. సంక్షేమం. అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ. ప్రజల కోసం తపించే పవన్‌కల్యాణ్‌కు అభినందనలు. మోదీగారు ఒక వ్యక్తి కాదు. భారతదేశాన్ని విశ్వగురుగా మారుస్తున్న ఒక శక్తి. మోదీ అంటే ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసం.. ప్రపంచ మెచ్చిన మేటి నాయకుడు. ప్రధాన మంత్రి అన్నయోజన, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చారు.

**మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు..**

పేదరికం లేకుండా చేయడం మోదీ కల. మనందరం ఆయన ఆశయాలతో అనుసంధానం కావాలి. వికసిత్ భారత్‌కు ఇదే సరైన సమయం. అందుకు మనమంతా అండగా ఉండాలి. ఇదే నా వాగ్దానం. భారత్‌ను నెంబర్‌వన్ దేశంగా మార్చే శక్తి ఆయనకు ఉంది. భారతీయులు శక్తిమంతమైన జాతిగా చేయడం ఆయన ఆశయం. దేశం దూసుకుపోతోంది. రాష్ట్రంలో సమస్యలు ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత సవాళ్లు, సమస్యలను అధిగమించాం. ఎన్డీయేలో భాగస్వాములయ్యాం. అనేక కార్యక్రమాలు చేశాం. 11 జాతీయ విద్యా సంస్థలను నెలకొల్పాం. అమరావతి నిర్మాణానికి పునాదులు వేశాం. అది పూర్తయి ఉంటే, దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా మారేది. మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన వ్యక్తి జగన్. పోలవరాన్ని గోదావరిలో కలిపారు. సహజ వనరులు దోచేశారు. జె బ్రాండ్‌తో కల్తీ లిక్కర్ తెచ్చి అనేకమంది ప్రజలను బలితీసుకున్నారు.

**ప్రజలు గెలవాలి..** పెట్టుబడులు తరిమేశారు. ఐదేళ్లలో రోడ్లు లేవు.. పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధిలేదు. ప్రజలకు మనశ్శాంతి లేదు. బంగారం లాంటి రాష్ట్రాన్ని జగన్ చీకటిమయం చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అక్రమ కేసులు పెట్టి రాజకీయాలను కలుషితం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించిన వారిని అణచివేశారు. జగన్ అధికార దాహానికి బాబాయ్ బలయ్యారు. ఇద్దరు చెల్లెళ్లు రోడెక్కి జగన్‌కు ఓటు వేయొద్దని చెబుతున్నారంటే.. ఏపీ ప్రజలు అర్థం చేసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ పరిపాలన పరంగా ఎన్నో ఇబ్బందులు పడుతోంది. ప్రభుత్వ భవనాలు తాకట్టులో ఉన్నాయి. రాష్ట్రాన్ని కాపాడుకోవాలి.. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలబడాలి. మన బిడ్డలు వెలగాలి. అందుకే ఈ పొత్తు. దేశంలో ఎన్డీయే 400ం సీట్లు వస్తాయి. ఏపీలో 25 ఎంపీ సీట్లు గెలిపించే బాధ్యత మీదే. రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాలి"అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నాం : పవన్ కల్యాణ్**



రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. తెదేపా, జనసేన, భాజపా ఆధ్వర్యంలో బొప్పూడిలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడారు. "అభివృద్ధిలేక అప్పులతో నలిగిపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి నరేంద్రమోదీ రాక బలాన్నిచ్చింది. ఎన్డీయే పునర్ కలయిక ఐదు కోట్ల మందికి ఆనందాన్ని ఇచ్చింది. మూడోసారి ప్రధానమంత్రి అయి హ్యాట్రిక్ కొట్టబోతున్న మోదీకి ఏపీ ప్రజల తరఫున ఘన స్వాగతం. 2014లో తిరుపతి వేంకటేశ్వరస్వామి సాక్షిగా ప్రారంభమైన పొత్తు.. ఇప్పుడు బెజవాడ దుర్గమ్మ సాక్షిగా కొత్త రూపు తీసుకోబోతోంది. అమరావతికి అండగా ఉంటానని చెప్పేందుకే ఆయన వచ్చారు. అమరావతి దేదీప్యమానంగా వెలగబోతోంది.

**రామరాజ్యం స్థాపన జరుగబోతోంది..**

ముఖ్యమంత్రి జగన్ ఒక సారా వ్యాపారిగా మారారు. దేశమంతా డిజిటల్ ట్రాన్సక్షన్ చేస్తుంటే.. ఏపీలోని మద్యం షాపుల్లో మాత్రమే నగదు చలామణి చేసి దోచుకుంటున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఎన్నో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. పారిశ్రామిక ప్రగతి 2019లో 10.24 శాతం ఉండగా.. ఈరోజు –3 శాతానికి దిగజారిపోయింది. అయోధ్యలో రామాలయం కట్టిన మోదీకి.. రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసిన చిటికనవేలంత రావణాసుడిని తీసేయటం కష్టం కాదు. డబ్బు అండ చూసుకుని ఏదైనా చేయగలనని జగన్ విర్రవీగుతున్నారు. గుజరాత్‌లోని ద్వారక నుంచి వచ్చిన మోదీ.. ఎన్నికల కురుక్షేత్రంలో పాంచజన్యం పూరిస్తారు. రామరాజ్యం స్థాపన జరుగబోతోంది. ధర్మానిదే విజయం.. పొత్తుదే గెలుపు.. కూటమిదే పీఠం" అని పవన్ అన్నారు.







# గ్రామాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



## పెదన వైసీపీ ఇన్చార్జ్ ఉప్పాల రాము

**కృత్తివెన్ను మార్చి 17 మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉంటేనే సాధ్యపడుతుందని పెదన వైసిపి ఇన్చార్జ్ ఉప్పాల రాము, కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక పేర్కొన్నారు. ఆదివారం నిడమర్రు పంచాయతీలో ప్రజా దీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించిందన్నారు. పనికి వెళితే గాని పూట గడవని పరిస్థితిలు గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవని ఇప్పుడైతే వారి జీవన ప్రమాణాలు కొంత మెరుగవడమే కాకుండా ఆర్థిక అసమానతలను రూపుమాపే దిశగా అడుగులు వేస్తున్న మన జగనన్న ప్రభుత్వాన్ని మరలా గెలిపించుకోవాలని కోరారు. ప్రజా దీవెన కార్యక్రమంలో గడపగడపకు వెళుతూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీని అందించాలని అభ్యర్థించారు. రాము దంపతులకు గ్రామస్తులు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. పెదన వైసీపీ అభ్యర్థిగా జగనన్న రాముని నియమించారని మీరందరూ ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నెంటి మహేష్, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, ఎస్సీ సెల్ కన్వీనర్ పాలపర్తి జాన్ రత్నం, మహిళా కన్వీనర్ జన్యవులు ఝాన్సీ, పట్టపు నాని, చిన్న గొల్లపాలెం సర్పంచ్ పెనుమాల సునీల్, ఎంపీటీసీ పెద్దింట్లమ్మ, చందర్రావు, ఈదా జోజిబాబు, రామచంద్రరావు, ఏడుకొండలు, నడకుదుటి రాము, భాస్కరరావు, చందయ్య, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బుర్ర



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** రాజధాని అమరావతి ప్రాంతానికి చెందిన తుళ్లూరు మండల వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర వెంకట శివారెడ్డికి రాష్ట్ర పార్టీలో అధినాయకత్వం స్థానం కల్పించింది ఆదివారం వైసిపి అధినాయకత్వం ఈ మేరకు ఉత్తర్వులు అంద జేసినట్లు బుర్ర వెంకట శివరెడ్డి తెలిపారు. గత ఐదు సంవత్స రాలుగా రాజధాని ప్రాంతంలో వైసీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్గా పార్టీకి సేవ చేస్తూ నిరంతరం పార్టీ అభివృద్ధి పథంలో నడుపుతున్న శివారెడ్డిని అధినాయకత్వం గుర్తించింది. దీంతో ఆయనకు రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా నియమి తులయ్యారు. ఈ మేరకు ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి వైసీపీ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతుగా కృషి చేశానన్నారు. దాంతోనే అధిష్టానం గుర్తించిం దని చెప్పారు. నన్ను గుర్తించి నాకు ఈ బాధ్యతను అప్పగించిన సీఎం జగన్మోహన్ రెడ్డి కి స్థానిక తాడికొండ వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ హోం మంత్రి మేకతోటి సు చరితకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం వైసిపి చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతుగా కృషి చేస్తానని రాబోయే ఎన్నికలలో వైసిపి విజయానికి అహర్నిశలు పనిచేస్తానని అన్నారు. రాబోయేది జగనన్న ప్రభు త్వమేనని శివారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు ఏటుకూరు శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయం శాశ్వత ధర్మకర్త నిశ్శంకరరావు నాగేశ్వరరావు జన్మదినం వేడుకలు అమ్మవారి గుడి ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గోరంట్ల గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి వేణుగోపాల్, ఎర్ర గోపుల నాగేశ్వరావు, రాంప్రభూ, పోతుల రామకోటేశ్వరరావు బ్రదర్స్, మేడూరి బ్రదర్స్, చిన్నంశెట్టి శ్రీను, ఎడ్ల నాగమల్లేశ్వరరావు,, ఏటుకూరు గ్రామ ప్రజలు ఎన్ ఎన్ ఆర్ ఫాలోవర్స్, ఎన్ ఎన్ ఆర్ బ్రదర్స తదితరులు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహానికి రూ.50వేలు వితరణ



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో స్థానిక నోబెల్ కాలనీలో ఉన్న కెవిహెచ్ బాయ్స్ హాస్టల్లో మౌలిక సదుపాయాల కోసం 50 వేల రూపాయల వితరణ కార్యక్రమం నిర్వహించారు. గత 2 సంవత్సరాలకాలంగా 300కు పై గా సేవా కార్యక్రమాలు పూర్తిచేసుకుని బందరు, పరిసర ప్రాంతాలలో పేదలకు,వృద్ధులకు, నిరాశ్రయులకు, వికలాంగులకు, ప్రత్యేకంగా ప్రభుత్వ సహాయం పొందని వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే పేద, అనాథ బాలబాలికలకు అండగా నిలబడుతున్న మైత్రి ఫౌండే షన్ కార్యక్రమాలను సభ్యురాలు భవాని ద్వారా తెలుసుకొని కాకినాడ ప్రాంతానికి చెందిన ఒక దాత స్పందించి 50 వేల రూపాయలు విత రణ చేయగా వాటితో 43 మంది విద్యార్థులకు కొత్త బట్టలు, వసతి గృహంలో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా మచిలీపట్నం మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆశాలత, రిటైర్డ్ డిఈఓ విజయలక్ష్మి, 4వ డివిజన్ కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి, దాత బంధువు లంకేశ్వరరావు విచ్చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆశాలత మాట్లాడుతూ మైత్రీ ఫౌండేషన్ కార్యక్రమాలు చాలా స్ఫూర్తి దాయకంగా ఉన్నాయని, ఇలాంటి కార్యక్రమంలో తనని కూడా భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రతీ ఒక్కరూ కూడా సేవాభావం కలిగి ఉండాలన్నారు. ఆర్టీడి డిఈఓ విజయలక్ష్మి మాట్లాడుతూ క్రమశిక్షణ, సమయపాలన, ఏకాగ్రత, పట్టుదల, కృషి మొదలైన 5 అంశాలను పాటిస్తే జీవితంలో విజయం సాధించవచ్చు అని హాస్టల్ బాలురకు దిశానిర్దేశం చేశారు. 4వ డివిజన్ కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి మాట్లాడుతూ బాలబాలికల కోసం, ఏ ఆసరా లేని హాస్టల్ల మనుగడ కోసం మైత్రీ ఫౌండేషన్ చేస్తున్న కృషి నిజంగా వర్ణింపలేనిదని, కాబట్టి బాలబాలికలందరు కూడా చక్కగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్తు లో మీరు కూడా తోటివారికి సాయం చేయాలని అన్నారు. మిగిలిన అతిథులు కూడా మైత్రి ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్న విధానాలు చాలా ఆలోచింప చేసేవిగా ఉన్నాయని ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ మిషనరీస్ కార్యదర్శి మణిలాల్, ట్రెజరర్ ప్రేమానందం, మైత్రి ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు వరప్రసాద్ అధ్యక్షులు వేణు కుమార్ కార్యదర్శి రాధాకృష్ణ,కోశాధికారి శ్రవణం శివ, సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్లో 96 కేసులు పరిష్కరించ బడ్డాయి



**పొన్నూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్యాయసేవాధికార సంస్థ నేలపాడు, అమరావతి. వారి ఆదేశాల మేరకు శనివారం పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. పొన్నూరు కోర్టుఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్లో రాజీపడి తగిన క్రిమినల్ కేసులు 39, సివిల్ కేసులు 2, ఎంసి1, డివిసి 1, పిఎల్సి కేసులు 41, ఎస్ టి సి (ఎన్ఐయాక్ట్ )1, ఎస్టిసి ( గేమింగ్ యాక్ట్)53 కేసులు పరిష్కరిం చుకోవడం జరిగిందని, తద్వారా 12లక్షల 56వేల 851రూపాయల లావా లావాదేవీల పరిష్కారం జరిగిందని కక్షిదారులు వ్యయప్రయాసలకు లోనుకా కుండా ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవడం జరిగిందని, మం డల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, గోరంట్ల స్వాతి తెలిపారు. ఈ కార్య క్రమంలో పొన్నూరు కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్,సిబ్బంది, బార్ అసోసి యేషన్ సభ్యులు మక్బూల్ బేగ్అడ్వకేట్లు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య ప్రాజెక్టు పంచాయితీలో అంతర్భాగం

## అయోధ్య ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ గుర్రం నాని



**గన్నవరం, మార్చి 17, మేజర్ న్యూస్ :** పది ఎకరాల విస్తీర్ణంలో 17 బ్లాక్ల్లో 670 అపార్ట్మెంట్ లతో నిర్మాణం జరిగిన అయోధ్య ప్రాజెక్టు గన్నవరం పంచాయతీలో అంతర్భాగమని, దానిలో కొన్ని మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం పంచాయతీకి ఉందని అయోధ్య ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ గుర్రం నాని తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టుల్లో నాలుగు బోర్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా లక్షలాది లీటర్లు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో కుటుంబానికి 250 లీటర్లు చొప్పున ఇస్తున్నామని, లోపల ఉన్న వారికి ఆర్.ఓ వాటర్ ను అందించడానికి పెద్ద ప్లాంట్ ను నిర్మాణం చేశామన్నారు. అయోధ్యలో ఉంటున్న వారికి ఆర్వో వాటర్ ను ఇవ్వగా మిగిలిన వాటర్ ను బయట గ్రామాల్లోని ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. పంచాయితీ నుంచి అయోధ్యకు వాటర్ ఇవ్వడానికి అవసరమైన డిపాజిట్ సొమ్మును చెల్లించడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా ఇంటి పన్ను కూడా చెల్లించడానికి గృహ యజమానులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ఒక్క అయోధ్య నుంచి భారీ మొత్తంలో పంచాయితీకి ఆదాయం వస్తుందన్నారు. అందులో భాగంగానే మంచినీటి కోసం పైప్ లైన్ వేయడం జరిగిందన్నారు. దీనిలో ఎటువంటి దురుద్దేశం లేదన్నారు. ఇప్పటికే అయోధ్యలో నాలుగు బోర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్నా, కొన్ని మౌలిక సదుపాయాలు పంచాయితీ నుంచి తీసుకోవాల్సిన అవసరం ఉందని, అందుకే శాఖా పరంగా ఆలోచించి పంచాయతీకి వాటర్ డిపాజిట్ చెల్లించామని చెప్పారు. అయోధ్య అనేది రాష్ట్ర చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వివరించారు. పంచాయితీలోని ప్రజలను ఇబ్బంది పెట్టి తాము సదుపా యాలు పొందాలనే ఉద్దేశం లేదని, దీనిని అందరూ అర్థం చేసుకోవాలని విన్నవించారు. ఇప్పటికే అయోధ్య ద్వారా పంచాయతీ పరిధిలో ఐదు బోర్లు వేయించి అప్పగించడం జరిగిందని, ఆ బోర్ల లో రెండు బోర్ల నీటిని అయోధ్యకు ఇచ్చిన, మిగిలిన మూడు బోర్ల నీటిని పంచాయితీ గ్రామ ప్రజల కు వాడుకునే అవకాశం ఉందని వివరించారు. వేసవికాలంలో మంచినీటి ఎద్దడి వచ్చినా దానిని అధిగమించడానికి అయోధ్య మరిన్ని బోర్లు వేయించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. ఆ తర్వాత అయోధ్య లోపల ఉన్న ఆధునిక సదుపాయాలను మీడియా వారికి చూపించారు.